## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:46 | సోమవారం, సెప్టెంబర్ 8, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనోత్సవం..



హైదరాబాద్: గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగియడంపై సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పోలీసు శాఖపై ప్రశంసలు కురిపించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పని చేశారన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.
మరోవైపు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలను పోలీసులు సడలించారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ రాకపోకలను పునరుద్ధరించారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్, లిబర్టీ, బషీర్‌బాగ్, అసెంబ్లీ, లక్డీకాపూల్ మార్గాల్లో రాకపోకలను పునరుద్ధరించారు. రహదారులపై పేరుకుపోయిన చెత్తను జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు.





## అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిమజ్జనోత్సవం: సీపీ సీవీ ఆనంద్



మిగతాది 2లో

అన్ని శాఖల సమన్వయంతో గణేశ్ నిమజ్జనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

## నిండుకుండలా నాగార్జునసాగర్ జలాశయం..

### 14 గేట్లు ఎత్తి నీటి విడుదల



మిగతాది 2లో

## చంద్రగ్రహణం..

### తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత



మిగతాది 2లో

చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు శ్రీవారి ఆలయాన్ని అధికారులు మూసివేశారు.

## వాహనం ఢీకొని పదేళ్ల బాలుడు మృతి..

### ఆందోళనతో రహదారిపై ట్రాఫిక్ జామ్



గజ్వేల్: సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గిరిపల్లిలో విషాదం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వాహనం ఢీకొని పదేళ్ల బాలుడు మృతి చెందాడు. బాలుడి మృతితో తల్లిదండ్రులు, స్థానికులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. దీంతో గజ్వేల్–చేగుంట రహదారిపై వాహనాలు భారీగా నిలిచాయి.

## కర్ణాటకలో మంత్రి లోకేశ్ పర్యటన..

### ఏపీలో సంవిత్ పాఠశాల ప్రారంభించాలని వినతి



2లో

## ‘ట్రిపుల్ ఆర్’ అలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వమే మారాలేమో



2లో

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

- చంద్రబాబు పాలన, సూపర్ సిక్స్‌తో ఏపీలో అభివృద్ధి, సంక్షేమం
- వైసీపీ దుష్ప్రచారాలకు చరమగీతం
- సూపర్ సిక్స్ పథకాల అద్భుతమైన అమలు
- పెన్షన్ల పెంపుతో వృద్ధులకు భరోసా
- నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన
- మహిళలు, రైతుల ప్రగతికి భరోసా
- ఆర్థిక వృద్ధికి పటిష్టమైన చర్యలు



మిగతాది 2లో

# ‘ట్రిపుల్ ఆర్’ అలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వమే మారాలేమో

మొదటిపేజీ తరువాయి

సంస్థాన్ నారాయణపురం: “రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్)లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ (ఉత్తర బాగం) రైతులు తొక్కని గడపలేదు. దిల్లీలో పెద్దలను కలిసినా వారికి న్యాయం జరగలేదు.

ఓ కంపెనీ కోసం గత ప్రభుత్వం హయాంలో అలైన్ మెంట్ మార్చారు. ఇప్పుడు దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారాలంటే ఉత్తర భాగం మారాలి. ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమో” అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాట్ కామెంట్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ట్రిపుల్ ఆర్ భూనిర్వాసితులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆదివారం సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.

తనకు అన్యాయం జరిగినా ఊరుకున్నానని, ప్రజలకు జరిగితే ఎంత దూరమైనా వెళ్తానని చెప్పారు. అవసరమైతే ట్రిపుల్ ఆర్ రద్దయినా సరే భూనిర్వాసితులకు అన్యాయం జరగనివ్వనని భరోసానిచ్చారు. ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని స్తంబింపజేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రజలే తన బలం.. బలగమని, వారి కోసం ఎలాంటి పోరాటానికైనా, అవసరమైతే ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధమన్నారు. అందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. తాను అధికార పార్టీ ఎమ్మెల్యేను.. అయినా సరే ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

“నేను లాలూచీపడి ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి పదవి ఇస్తే చప్పుడు చేయకుండా కూర్చోను. నాకు మా ప్రాంత ప్రజలే ముఖ్యమని సీఎంకు చెబుతా. రాజగోపాల్‌రెడ్డి గట్టి వాడు కొట్లాడటానికి వెనుకాడరనే మీ నమ్మకాన్ని వమ్ము చేయను. భూమికి రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుంది.. అది విడదీయలేనిది. భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదు అది ఒక స్టేటస్. ట్రిపుల్ ఆర్‌లో మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారు. వీరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా.. అవసరమైతే కేంద్ర మంత్రులను కలుస్తా. మీకు న్యాయం జరిగేంత వరకు శాసనసభ్యుడిగా మీతో పాటు కలిసి పోరాడుతా” అని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సమావేశంలో నారాయణపురం మండలానికి చెందిన భూనిర్వాసితులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో మంత్రి లోకేశ్ పర్యటన..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: కర్ణాటక రాష్ట్రం మండ్య జిల్లాలోని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక కేంద్రం ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. 1800 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ క్షేత్రంలోని శ్రీకాలభైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మఠం ద్వారా చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మఠం 72వ పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ ఆశీర్వాదం పొందారు.

మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, యూనివర్సిటీని మంత్రి లోకేశ్ సందర్శించారు. సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎలాంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నట్లు మఠం నిర్వాహకులు తెలిపారు. ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని నారా లోకేశ్ కోరగా.. పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ అంగీకారం తెలిపారు.

# నిండుకుండలా నాగార్జునసాగర్ జలాశయం..

మొదటిపేజీ తరువాయి

నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మరోసారి తెరిచారు. 14 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో 1,67,702 క్యూసెక్కులు వస్తుండగా, అంతే మొత్తంలో ఔట్‌ఫ్లోగా వదులుతున్నారు. కుడి కాల్వకు 9,500 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,454 క్యూసెక్కులు, పవర్‌హౌస్‌కు 33,942 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 589.80 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 311.44 టీఎంసీలుగా నమోదైంది.

# చంద్రగ్రహణం..

## తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

మొదటిపేజీ తరువాయి

తిరుమల: చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు శ్రీవారి ఆలయాన్ని అధికారులు మూసివేశారు. ఇవాళ మధ్యాహ్నం 2 గంటల వరకు 27,525 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం అన్ని ఆర్జిత సేవలు రద్దు చేశారు. అర్ధరాత్రి 12 తర్వాత నిర్వహించే ఏకాంత సేవను మధ్యాహ్నం 3 గంటలకే పూర్తి చేశారు.

చంద్ర గ్రహణం.. ఏ రాశివారిపై ఎలాంటి ప్రభావం?

భూవరాహస్వామి ఆలయంతో పాటు, అన్న ప్రసాద వితరణ కేంద్రాలను సైతం మూసివేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా 50 వేల పులిహోర, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచి శుద్ధి చేశాక 3 గంటలకు సుప్రభాతంతో దర్శనాలు ప్రారంభిస్తామని, అప్పటి నుంచే సర్వదర్శనం క్యూలైన్‌లోకి భక్తులను అనుమతిస్తామని తితిదే అధికారులు తెలిపారు.

చంద్రగ్రహణం కారణంగా శ్రీశైలం మల్లన్న, ఒంటిమిట్ట కోదండరామస్వామి, భద్రాచలం సీతారామచంద్రస్వామి, సింహాచలం అప్పన్న, బెజవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఆలయం సహా తెలుగు రాష్ట్రాల్లోని దేవాలయాలన్ని మూసివేశారు.

# అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిమజ్జనోత్సవం: సీపీ సీవీ ఆనంద్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: అన్ని శాఖల సమన్వయంతో గణేశ్ నిమజ్జనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. 40 అడుగుల కంటే ఎత్తు ఉన్న విగ్రహాలు ఈసారి పెరిగాయన్నారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి సమన్వయంతో అనుకున్న సమయం కంటే ముందే బడా గణేశుడి నిమజ్జనం పూర్తయిందని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో సీపీ మాట్లాడారు.

శోభాయాత్రలో జరిగిన గొడవలపై 5 కేసులు నమోదు చేశామని.. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన 1,070 మందిని పట్టుకున్నామన్నారు. నిమజ్జనంలో సాంకేతికతను ఉపయోగించామని చెప్పారు. 9 డ్రోన్లు వాడినట్లు తెలిపారు. 25 హైరైజ్ భవనాలపై కెమెరాలు పెట్టి మానిటరింగ్ చేశామని సీపీ వివరించారు. సీఎం ఆకస్మిక తనిఖీ చేయడం మంచిదేనని.. దీని వల్ల ఎలాంటి సమస్య రాలేదన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఊపందుకున్నాయి. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచగా, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ తిరిగి గాడిన పడుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ, ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అయితే, ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతూ దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ, ప్రజలు ఈ దుష్ప్రచారాలను నమ్మకుండా, చంద్రబాబు పాలనకు మద్దతుగా నిలుస్తున్నారు.

**వైసీపీ దుష్ప్రచారాలకు చరమగీతం**

గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల పైచిలుకు అప్పుల్లో ముంచి, అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టిన వైసీపీ, ఇప్పుడు తమ పరాజయాన్ని కప్పిపుచ్చుకునేందుకు విషప్రచారం చేస్తోంది. అసెంబ్లీలో మాట్లాడే దమ్ము, ధైర్యం లేక, ప్రజలను మభ్యపెట్టేందుకు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోంది. అయితే, కూటమి ప్రభుత్వం పారదర్శకమైన పాలన అందిస్తూ, ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తోంది. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నూకసాని బాలాజీ వంటి నాయకులు విలేఖరుల సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిస్తూ వైసీపీ దుష్ప్రచారాలకు అడ్డుకట్ట వేస్తున్నారు.

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన**

చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజల ఆకాంక్షలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడం, పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు ఉద్యోగాలు కల్పించడం, సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అద్భుతంగా అమలు చేస్తోంది. ఈ పథకాలు సమాజంలోని అన్ని వర్గాలకు మేలు చేస్తున్నాయి. పెన్షన్ల పెంపు, ఉద్యోగ కల్పన, రైతులకు పెట్టుబడి సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం, తల్లికి వందనం వంటి పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువచ్చాయి.

**పెన్షన్ల పెంపుతో వృద్ధులకు భరోసా**

గత వైసీపీ ప్రభుత్వం పెన్షన్లను పెంచుతామని చెప్పి విడతలవారీగా పెంచి మోసం చేయగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధుల పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచింది. అలాగే దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచి, దేశంలోనే అత్యధిక పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపింది. ఈ నిర్ణయంతో 67 లక్షల మందికి పైగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన

వైసీపీ పాలనలో నిరుద్యోగం విపరీతంగా పెరిగి, యువత ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు భరోసా కల్పించింది. 16,347 డీఎస్సీ పోస్టులు, 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తూ, యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. అంతేకాకుండా, రూ.10.5 లక్షల కోట్ల పెట్టుబడులతో 9 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ఒప్పందాలు కుదుర్చుకుంది.

**మహిళలు, రైతుల ప్రగతికి భరోసా**

కూటమి ప్రభుత్వం మహిళల ప్రగతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, వారిపై ఆర్థిక భారాన్ని తగ్గించింది. అలాగే తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున నగదు జమ చేసి, 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చింది. రైతుల ప్రగతికి అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తూ, గత ప్రభుత్వం మోసం చేసిన రైతులకు అండగా నిలిచింది.

**ఆర్థిక వృద్ధికి పటిష్టమైన చర్యలు**

గత ఐదేళ్లలో నాశనమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు నాయుడు పునరుద్ధరిస్తున్నారు. అప్పులను తీరుస్తూ, కొత్త పెట్టుబడులను ఆకర్షిస్తూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెడుతున్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు భారీగా నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ, ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగుతున్నారు. చంద్రబాబు నాయుడు అనుభవజ్ఞుడైన నాయకుడు కావడంతో, రాష్ట్ర భవిష్యత్తు సురక్షితమైన చేతుల్లో ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారు. అనంతపురంలో ఈ నెల 10న జరగనున్న “సూపర్ సిక్స్-సూపర్ సక్సెస్” బహిరంగ సభ, ప్రజల మద్దతుకు ఒక నిదర్శనం కానుంది.

# “మధురవాణి”.. నమ్మించి, ఎంతమందిని వమ్ము చేసావమ్మా...??

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 7 జనసముద్రం న్యూస్**




అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గం కృష్ణానగర్లో కాపురముండు రుద్రరాజు బలరామరాజు భార్య సుజాతమ్మ, పాల వ్యాపారస్తులుగా జీవనం సాగించేవారు... వారికి ముగ్గురు సంతానం. ఒక రోజు వాళ్ళ ఇంటి దగ్గర ఉన్న పోట్టి పాటి వరమ్మ అనే ఆమె 2018 లో వారి ఇంటికి రొజు 2 లీటర్ల పాలకోసం వస్తు ఉండేది. ఇలా వస్తూ పోతూ. వరమ్మ తన కూతురు చింతా మధురవాణి మధు ట్రాన్స్పోర్ట్( ఇంపోర్ట్ అండ్ ఎక్స్ పోర్ట్) పేరు మీద కంపెనీ నడుపుతుంది. మీ పిల్లలకి ఆస్ట్రేలియాలో ఎయిర్పోర్టులో ఉద్యోగం ఇప్పిస్తాను అంటూ చింతా మధురవాణి బలరామారాజు, సుజాతమ్మను పరిచయం చేసుకుంది . తరువాత మీ కొడుకుని ఆస్ట్రేలియా పంపిస్తానని చెప్పి మొదటగా వీరి దగ్గర నుండి 5 లక్షలు ఇప్పించు కుంది . తర్వాత సుజాతమ్మ కూతురు డెలీవరి కోసం లండన్ వెళ్ళవలసి వచ్చింది . అప్పుడు తన ఇంటికి పిల్లలకి అవసర నిమిత్తం తన భర్త బలరాం రాజు కు గిఫ్ట్ డెడ్ (జి పి) చేసి లండన్ కు వెళ్ళింది . అది తెలుసుకున్న మధురవాణి తెలివిగా చదువురాని వాడైన బలరామరాజుని యమార్చి శ్రీరామ్ చిట్స్ లో పిల్లలకి ఉద్యోగం కోసం ప్రాపర్టీ ఘారిటీ చూపించాలంటూ శ్రీరామ్ చిట్స్ లోని మేనేజర్ గంగ సురేష్ తో కుమ్మకై బలరామరాజు ఇంటిని తాకట్టు పెట్టించి . 47,61000 /- నగదు లోను ఇప్పించింది... ఆ తర్వాత చదువురాని బలరామరాజుతో చెక్కుల మీద సంతకాలు పెట్టు.. శ్రీరామ్ చిట్సేలో ఇవ్వాలని సంతకాలు చేయించుకొని అవి ముందుగా కంతులు కట్టడం కోసం అని చెప్పి యాక్సెస్ బ్యాంకు మునిరెడ్డితో కుమ్మకై 11-02-2019 వ తేదీ 25 లక్షలు మరియ 15-02-2019 వతేదీ 20 లక్షలు మొత్తము .45 లక్షలు తన అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేసుకుంది. మిగిలిన డబ్బులు యాక్సిస్ బ్యాంకు మునిరెడ్డి మరియు గంగా సురేష్ తీసుకుని , లోన్ 47,61000/- గాను %=%. 50 లక్షలు తాను తీసుకున్నట్లుగా శ్రీరామ చిట్స్ వారు చూపించడం జరిగింది... తర్వాత వారం తిరగకుండానే ఇవేవి బయటకి రాకుండా తన కుమారుడిని “కువైట్లో ట్రైనింగ్.. ఆస్ట్రేలియాలో ఉద్యోగం”.. అంటూ మెడికల్ కు వెళ్ళాలని చెన్నై పంపించి అటు నుండి డైరెక్ట్ గా కువైట్ పంపించడం జరిగినది... ఆ తర్వాత శ్రీరామ చిట్స్ వాళ్ళని చింతామధురవాణి, రుద్రరాజు బలరామారాజు ఇంటి మీదికి పంపించి మీరు నెలకు %=o%.1,41,000 /- శ్రీరామ్ చిట్స్ కట్టాలి లేదంటే ఇంటిని జప్తు చేస్తాము, అంటూ బెదిరించి, వాళ్ల దగ్గర నానా గందరగోళం చేయించింది. దాంతో విషయం తెలుసుకొని బలరామరాజు తన భార్య సుజాతమ్మ కు తెలియజేయగా హటావుటీనా లండన్ నుండి వచ్చి.. వెంటనే శ్రీరాము చిట్స్ వాళ్ళని, మరియు మధురవాణిని నిలదీసి ఏంటి ఈ అన్యాయం అని అడిగినా సమాధానం చెప్పకుండా వెళ్లిపోవడం జరిగిందని చెప్పుకొచ్చారు. ఇక చేసేది ఏమీ లేక ఈ వృద్ధ దంపతులు పోలీసులను ఆశ్రయించినా గత ప్రభుత్వ అండదండలతో మధురవాణి పోలీస్ స్టేషన్లో కేసు తీసుకోనివ్వకుండా తన రాజకీయ పలుకుబడిన ఉపయోగించడం జరిగినది. ఇక చేసేది ఏమీ లేక మరలా సుజాతమ్మ... మధురవాణిని ప్రాధేయపడగా నాకు 99 కోట్లు వచ్చి ఆగిపోయింది... మీరు 56 లక్షలు తీసూస్తేనే మీ ఇళ్ళు విడిపిస్తాను, లేకుంటే ఏమీ చెయలేనని చెపుడంతో మరలా సుజతమ్మ 2020 లో 56 లక్షల రూపాయలు మధురవాణికి ఇవ్వడం జరిగింది... ఆ తరువాత’, ఇచ్చిన డబ్బుల్ని శ్రీరామ్ చిట్స్ కట్టకుండా మధురవాణి తన కుమారుని తీసుకొని బొంబాయికి పారిపోయింది. ఆ తరువాత కువైట్లో సుజాతమ్మ కుమారుడిని వాళ్ళ గుప్పిట్లో పెట్టుకోని 3 సంఎఎ నాన్న చిత్రహింసలకు గురి చేశారు.. ఇక 2022 లో సుజాతమ్మ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టినప్పుడు పోలీసు వారు కేసు తీసుకోవడం జరిగినది.. కేసు పెట్టాక చింతా మధురవాణి వచ్చి 56 లక్షలు తీసుకున్న డబ్బుల్లో 32 లక్షలు పెద్దల సమక్షంలో ఇచ్చి మిగతా డబ్బులు కూడా ఇదిగో ఇస్తాను అని చెప్పి మరలా సుజాతమ్మ ను కేసు వాపసు తీసుకునేలా చేసుకుంది... ఆ తర్వాత సుజాతమ్మ వాళ్ళ ఇంటికి తను గ్యారంటర్గా ఉన్న ఇంటిని ముదిలి పెట్టమని అడగడానికి వెళితే రుద్రరాజు బలరామరాజుని తోసేసి వాళ్లను నానా దుర్భాసలాడి నువ్వు చచ్చిపో ఆ డబ్బులతో నీ ఇంటిని విడిపించుకో మేము ఒక్క పైసా కూడా ఇవ్వము నా కూతురు ఒక్క రూపాయి కూడా ఇవ్వదు అంటూ చింతా మధురవాణి తల్లి పొట్టిపాటి వరమ్మ మరియు చింతా సాయి పూర్ణిస్ రెడ్డి చింతా మైథిలి రెడ్డి వాళ్ళ ఇంటి నుండి తోసి వేయడం జరిగినది ఆ తరువాత శ్రీరామ చిట్సే వాళ్ళతో కుమ్మకై సుజాతమ్మ వాళ్ళ ఇంటిని విడిపించకుండా తను ఇంటిని విడిపించి కొని చైన్నైలోని కెనరా బ్యాంకులో లో మరలా ఓడి కింద పెట్టి ఒక కోటి ఎనిమిది లక్షలు తీసుకొని బ్యాంకు వాళ్లకి ఎగరగొట్టడం జరిగింది....దాంతో కెనరా బ్యాంకు వారు వచ్చి 2 రోజుల క్రితం చింతా మధురవాణి ఇంటిని జప్తు చేయడం జరిగినది . ఆ తరువాత సుజాతమ్మ వాళ్ళు 46,71,000 గాను శ్రీరామ్ చిట్స్ వారు 1,05,00,000 /- కట్టించుకోని కూడా ఇంకా సుజాతమ్మ ఇంటిని విడిపించకుండా ఇంకా కట్టాలి అని వారిని వేధించడంతో ఏంటి ఈ అన్యాయం అని సుజాతమ్మ ప్రశ్నించగా మా ఇష్టం ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని తమ ఇంటిని జప్తు చేస్తామని శ్రీమ్ చిట్స్ వారు మనుషులని పంపించి బెదరించడం జరిగినది .. ఈ విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు గ్రామ ప్రజలు ఇటువంటి అన్యాయం ఎవరికీ జరగకూడదు ఇటువంటి వారిని కఠినంగా శిక్షించాలి ఇటువంటి వాళ్ళు చేతల్లో మోసపోకూడదు అంటూ చెప్పుకొస్తున్నారు...

చింతామధురవాణి చెన్నైలోని కెనరా బ్యాంకులో మేనేజర్ తో కుమ్మక్కై 2023 ఓడి కింద 25 లక్షల రూపాయలను తన ఇంటిని మార్ట్ గేజ్ కింద పెట్టి తీసుకోవడం జరిగినది ఆ తర్వాత వేరొకరి ద్వారా ఎల్పీ కాపీని తీసుకొని ఆ బ్యాంకు నుండి బిజినెస్ పేరిట ప్యాకేజింగ్ క్రెడిట్ కింద కోటి ఎనిమిది లక్షలు తీసుకోవడం జరిగినది ఆ తర్వాత ఏ బిజినెస్ చేయకుండా బ్యాంకు 2024 వారికి ఆ డబ్బులను ఎగరగొట్టడం జరిగినది ఇప్పుడు చెన్నైలోని కెనరా బ్యాంక్ వారు సంవత్సరం తర్వాత వారు చేసిన తప్పులు ఎక్కడ బయటపడతాయి అని హుటాహుటిన వచ్చి చింతామదుర్వాణి ఇంటిని రెండు రోజుల క్రితం సీజ్ చేయడం జరిగినది

> డబ్బులు అడగడానికి వచ్చిన వాళ్ళ మీద... మీ ఇంటిలో ఉన్న కుక్కలను వదలడం ఏంటి..!
> శ్రీరామ చిట్స్ వారికి యాక్సిస్ బ్యాంక్ వారికి ఏ మధురాన్ని ఎరజల్లావమ్మా..!!
> ఇచ్చింది 47 లక్షలు కానీ చెక్కు లో 50 లక్షలు అని ఏ విధంగా శ్రీరామ్ చిట్స్ వాళ్ళు, మీరు సృష్టించారు..!!
> బాధ్యులకు, ప్రజలకు మీరు వివరించగలరా..?
> మధురవాణి వల్ల ఇబ్బంది పడిన వాళ్లు... ఇటు ఇండియాలోనూ అటు అరబ్ దేశాల్లోనూ ఎంతోమంది బాధ్యులు కన్నీటి గాథ..!!
> మధురవాణి చేతిలో మోసపోయిన వారి గాథలు వర్ణనాతీతం..!!

# బడుగు బలహీన ఆటడుగు వర్గాల ఆపద్బాంధవుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్

● **గోపు బాల్‌రాజ్ యాదవ్ (అధ్యక్షుడు,బీసీ సంక్షేమ సంఘం,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా)**





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.07) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:–**
ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 230వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా గోపు బాల్‌రాజ్ యాదవ్ (అధ్యక్షుడు,బీసీ సంక్షేమ సంఘం,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.బాల్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి 1891 ఏప్రిల్ 14 తారీకు పుట్టకపోయి ఉంటే భారత దేశం ఇంకో రకంగా ఉండేది.ఇప్పుడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రం ఉండకపోయేది. అసమానతలు మొత్తం నిండిపోయేది భారతదేశం, అసమానతలు కాకుండా సమానత్వం తీసుకురడానికి అప్పట్లో భగవంతుడు కరజన్ముడిని పుట్టిస్తారు కదా,అలంటి కారణజన్ముడే డా.బాబాసాహెబ్ అంబెద్కర్,అయన పుట్టినపుడు కులపిశాచి, అంటరానితనం, అస్పృశ్యత ఉంది. చదువుకోవాలంటే కులం అడ్డం,గుడికి పోవాలంటే కులం అడ్డం,నీళ్లు తాగాలంటే కులం అడ్డం,అని అడాంకుల మధ్య ఆ రోజులో సమాజంలో ఉన్న అస్పృశ్యతని అధిగమించి చదువుకోవాలనుకున్నాడు చదువుకున్నాడు. ఆయన అనుభవిస్తున్న కుల వ్యవస్థ, ఇంకొకరు అనుభవించకుండా ఉండాలని ఆయన అణగారిన కులాలు కోసం ఆలోచించాడు. భారతదేశంలోంచి కుల వ్యవస్థని రూపుమాపాలి అనుకున్నాడు.పుట్టుకతో సంక్రమించేది ఏది మనది కాదు.అది కులం కానీ,రంగు కానీ అది మనది కాదు,మనం ఎదిగే క్రమంలో మనం సాధించేవి అని మనవి అని చెప్పారు.భారతదేశంలో 4డాక్టరేట్ పట్టాలు పొందిన ఏకైక వ్యక్తి డా.బాబాసాహెబ్ అంబెద్కర్ అని తెలియజేసారు.భారతదేశం భారతరత్న ఇచ్చి పురస్కరించారు. ఆయననే మన అందరికి ఆదర్శం, మనకి అవకాశాలు లేవు అని చింతించకుండా ఆయనని చూసి నేర్చుకోవాలి అని యువతకి పిలుపునిచ్చారు.ప్రపంచంలో ఉన్న అని రాజ్యాగలని చదివి అందులో ఉన్న మంచిని క్రోడీకరించి మన భారత రాజ్యాంగంలో పొందుపరిచారు.అయన చివరిసారిగా భారతదేశ ప్రజలకి చెపింది ఒకటే నేను ఈ చైతన్య రధాన్ని ఇక్కడివరకు తీసుకోచాను.మీరు ఈ రధాన్ని ముందుకు తెసుకేలాండి కానీ,వెనకకి తీసుకురాకండి అని చెప్పారు అని గుర్తుచేశారు. ప్రబుద్ధ భరత్ సభ్యులు కూడా ఇలాగే ఈ చైతన్య రధాన్ని ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నా అని తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న మీసాల అరుణ్ కుమార్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికి ధన్యవాదాలు చెప్పారు.ఈ కార్యక్రమంలో మేకల దాసు(అంబెడ్కర్ సంఘం), ఎం సంజీవ (అధ్యక్షుడు,బీసీ సంక్షేమ సంఘం, ఘట్‌కేసర్ మండలం),జి పరమేష్,ఎన్ సదానంద్, ఆదిమూలం శ్రీనివాస్,కే.నర్సింగ్ రావు, బందారి రాందాస్ (అధ్యక్షులు,అంబేద్కర్ యువజన సంఘం,ఇడబ్లుఎస్ కాలనీ),కడప రవి, జి.అంజయ్య,టి శ్రీరామ్,ఎస్.కృష్ణం రాజు, ఈ.విష్ణు, జి.ప్రవీణ్, అఖిల్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

● **యాలాల్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తకు మాతృ వియోగం**



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (సెప్టెంబర్ 8)**
యాలాల్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా తల్లి సరోజనమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులని పరామర్శించి ఓదార్చిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వారి వెంట రొంపల్లి సంతోష్ కుమార్ గుప్తా ఉన్నారు.

# మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జన్మదినం సందర్భంగా నల్గొండ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 7. నల్గొండ జిల్లా**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జన్మదినం సందర్భంగా మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కొనసాగుతోంది.ఈ రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డి ఎస్పీ శివరాం రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రవక్త గారి కరుణ, మానవత్వం, సత్యనిష్ఠలను స్మరించారు.యువత ప్రవక్త అడుగుజాడల్లో నడిచి సమాజానికి సేవ చేయాలని సూచించిన – డి ఎస్పీ మాట్లాడుతూ మిలాద్ కమిటీ ప్రతి ఏడాది దాదాపు 15 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎన్నో ప్రమాదాల బారిన పడ్డ రోగులకు రక్తాన్ని అందించి రక్తదాతలుగా నిలుస్తున్నారని. డి ఎస్పీ. మిలాద్ కమిటీ పై ప్రశంసలు కురిపించారు.రక్తదాన శిబిరం.నల్లగొండలో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో నల్లగొండ వన్ టౌన్ సిఐ ఎమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మరియు మిలాత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ స్థలం కబ్జా

● **గ్రామ పంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన జై భీమ్ యూత్ సభ్యులు**



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (సెప్టెంబర్ 8)**
పెద్దేముల్ మండల కేంద్రంలో దళిత వాడలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థలం కబ్జాకు గురయ్యిందని అధికారులు వెంబడే స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని జై భీమ్ యువజన సంఘం సభ్యులు పంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదు చేసారు.కొద్ది సంవత్సరాల క్రితం నుండి ఆ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారు.కొద్ది రోజుల తర్వాత అంగన్‌వాడీ స్కూల్ కు భవనం లేకపోవటంతో ఆ కమ్యూనిటీ హాల్ ను అంగన్ వాడీ స్కూల్ కోసం ఉపయోగించారు. అంగన్‌వాడీ పాఠశాల కోనసాగుతుండగానే ఆ భవనం శిథిలావస్థకు చేరుకుంది.గతంలో ఎంపిడివో సంధ్యారాణి మేడం స్పందించి భవనం కూలిపోయే స్థితిలో ఉందని కాబట్టి రోజులు అంగన్‌వాడీ స్కూల్‌ని అద్దె భవనంలో కొనసాగించాలని అన్నారు.జై భీమ్ యూత్ ఆద్వర్యంలో అంగన్‌వాడీ భవనం కోరకు చాలా సార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు వ్రాతపూర్వక వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోడవం లేదని ఎలాగైనా ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి అదే స్థలంలో అంగన్‌వాడీ భవనం నిర్మించాలని కోరారు.

# ఆత్మైస్థైర్యానికి కరాటే ముఖ్యం



**చేవెళ్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 07**
ఆత్మైస్థైర్యానికి కరాటే ముఖ్యం:- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య" గారు. ఈరోజు శంకర్ పల్లి మండలం మొకిల గ్రామంలోని పట్లోల్ల రవీందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో (11%ప్ర% స్టేట్ లెవల్) సక్సెస్ షోటో కాన్ కరాటే దు-ఇండియా ఛాంపియన్షిప్-2025 ఆద్వర్యంలో నిర్వహించిన ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గారు ముఖ్య అతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... కరాటే ఆత్మైస్థైర్యానికి, మనోధైర్యానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేటి సమాజంలో ప్రతిఒక్కరూ ఆత్మైస్థైర్యంతో తమను తాము కాపాడుకోవడానికి కరాటే ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విజేతలకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ను అందజేశారు.

## నూతన రెడ్డి సంఘం అధ్యక్షునిగా పదవి బాధ్యతలు స్వీకరించిన చందుపట్ల వెంకట్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.07) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ రెడ్డి సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఎస్ ఎల్ ఎన్ కన్వెన్షన్ హాల్ అంకుషాపూర్ రోడ్ ఎన్ ఎఫ్ సి నగర్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ప్రమాణస్వీకారం మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘంలో చాలామంది బీదలు ఉన్నారు.వారికి కావలసిన సహాయ సహకారాలు మన సంఘం ద్వారా అందజేయాలని,ఎవరైనా చనిపోయిన విద్యాపరంగా వెనుకబడి ఉన్న అలాంటి వారికి ప్రోత్సాహం ఇచ్చి చైతన్య పరచాలని అన్నారు.రెడ్డి సంఘ భవనం కొరకు గతంలో రెండు ఎకరాల స్థలాన్ని ఇప్పించడం జరిగిందని,కానీ అది ఇప్పుడు పెండింగ్లో ఉంది దానిపై ప్రత్యేక శ్రద్ధ వహించి రెడ్డి సంఘం ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కట్ట జనార్ధన్ రెడ్డి,మాజీ కార్యవర్గ సభ్యులు పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి,మారం లక్ష్మారెడ్డి,కొమ్మిడి రాఘవరెడ్డి,మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మరియు రెడ్డి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఘట్కేసర్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గ సభ్యులుగా అధ్యక్షులు చందుపట్ల వెంకట్ రెడ్డి,ఉపాధక్షులు పలుగుల శ్రీకాంత్ రెడ్డి,సుడి శ్రీకాంత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి కంభం లక్ష్మా రెడ్డి,కోశాధికారి పాటి మహిపాల్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు బిరెడ్డి రవీందర్ రెడ్డి,గడీల రాంచందర్ రెడ్డి,బొక్క మల్లారెడ్డి,చందుపట్ల లక్ష్మారెడ్డి,సక్కూరి శ్రీకాంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

● **ముఖ్యఅతిథిగా బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి తమ్ముడు మహిపాల్ రెడ్డి**



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.07) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపల్ పరిధి ఎన్ ఎఫ్ సి నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి మున్సిపల్ ప్రెసిడెంట్ కొమ్మిడి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఇన్స్టిట్యూట్ అఫ్ ప్రెసెంటివ్ మెడిసిన్ బ్లడ్ బ్యాంకు,నారాయణగూడ డాక్టర్ శశిధర్,డాక్టర్ మాధవి (పిఆర్‌ఓ),డాక్టర్ వైష్ణవి,సంతోష్,రవి కుమార్,ఎం.రవి మరియు యూత్ సభ్యులు సాయి రామ్,పవన్,రవి కుమార్,భారత్ కుమార్,శివ,అఖిల్,చంద్ర శేఖర్,మధు,సాయి యాదవ్,రాకేష్ పాల్గొన్నారు.

## ఏ ఎస్ ఎం విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 08**
ఎ ఎస్ ఎం హాస్టల్స్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్స్ డైరెక్టర్ మౌనిక మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు హాస్టల్ విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉంది అని తెలిపారు. హాస్టల్ ప్రాంగణం మరియు సమీప ప్రదేశాల్లో వివిధ రకాల మొక్కలనీ వారు నాటారూ "పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటాలని, దానిని సంరక్షించాలని" పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, హరిత వాతావరణం అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# జగన్మోహన్ రాజు నాయకత్వంలో టీడీపీ విజయానికి కృషి చేస్తాం ,,,

● **రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి ని ఘనంగా సన్మానించిన కూచివారిపల్లి గ్రామస్తులు,,,**
● **తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు సముచితస్థానం,,,**
● **కూచివారిపల్లి టిడిపికి అడ్డా,,,**
● **రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు,,**





**రాజంపేట మండలం సెప్టెంబర్ 7 జన సముద్రం న్యూస్.**
రాజంపేటబీ కూచువారిపల్లి గ్రామం టిడిపికి కంచుకోట అని అలాంటి గ్రామానికి గ్రామ ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాననీ రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు తెలియజేశారు. ఆదివారం రాజంపేట టిడిపి కార్యాలయంలో కూచువారిపల్లి గ్రామస్తులు చమర్తి నీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు హాజరై కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలపై హర్షం వ్యక్తం చేస్తూ, రాజంపేట టిడిపి ఇన్చార్జిగా అందరివాడు, కార్యకర్తలకు అండగా ఉండే నాయకులు అధిష్టానం నిర్ణయించడం మనకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అలాగే టిడిపి ఇన్చార్జ్ చమర్తి ఆధ్వర్యంలో రాజంపేటలో టిడిపి విజయానికి మరింతగా కృషి చేస్తామని తెలియజేస్తూ ఆయనను యజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ తెలుగుదేశం అండగా ఉన్న ప్రతి గ్రామాన్ని, ప్రతి నాయకుడిని, ఈ కార్యకర్తను సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటామని, కూచి వారి పల్లి గ్రామం ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరిని కలుపుకుని పోయి టిడిపి జెండా ఎగరవేసేందుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూచివారిపల్లి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది

# నూతన అంబులెన్స్ 108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 07**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో అత్యవసర సేవల కోసం ఉపయోగించే రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కేటాయించిన 108 నూతన అంబులెన్స్ వాహనాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

# యూరియా కోసం రైతులు ఆందోళన వద్దు : యార్లగడ్డ

**గన్నవరం నియోజకవర్గం (జనసముద్రం న్యూస్)**
ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో గన్నవరం నియోజకవర్గంలో వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని యూరియా కోసం రైతుల ఆందోళన చెందవద్దని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ఉంగుటూరు మండలంలో 171.45 మెట్రిక్ టన్నులు, బాపులపాడు మండలంలో 126.45 మెట్రిక్ టన్నులు, గన్నవరం మండలంలో 65.47 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అందుబాటులో ఉన్న ఎరువులను పారదర్శకంగా రైతులందరికీ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైతులందరికీ



ప్రభుత్వ ధరకే యూరియాను ఇతర ఎరువులను అందిస్తామని ఎక్కడైనా ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైన యూరియాను ఆర్. బి. కే లు, అధికారిక ఎరువుల దుకాణాల్లో మాత్రమే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ఎరువులకు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉన్న ఎరువులు సరిపోకపోతే అవసరమైనంత మేరకు ఎరువులను తీసుకువచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టినట్లు యార్లగడ్డ వివరించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎరువుల కొరతను నివారించేందుకు మనరాష్ట్రానికి ఎక్కువ మొత్తంలో కేటాయింపులు చేసేలా కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం మంతనాలు చేస్తున్నట్లు చెప్పారు. ఎరువుల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటే తనకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఈ సందర్భంగా యార్లగడ్డ సూచించారు.

## కొమెర దుర్గారావు కి శుభాకాంక్షలు తెలియజేసిన చెన్నకేశవులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 07**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు కి 10వ వార్డు కి చెందిన ఉప్పుతోళ్ళ చెన్నకేశవులు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## బుక్కే వారి విందులో పాల్గొన్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 7**
దేవపట్ల గ్రామం, ఎస్ టీ కాలనీలో గల బుక్కే జయరాం నాయక్ ఆహ్వానం మేరకు వారు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు డాక్టర్ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" ... ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.....





## రాష్ట్ర వడ్డెర అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన దుర్గారావు కి శుభాకాంక్షలు తెలియజేసిన వడ్డెర కులస్తులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 07**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు కి పట్టణ వడ్డెర కులస్తులు వారి యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రముఖుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కొమెర దుర్గారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 07**
మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు పట్టణం లోని వడ్డెర కులస్తులు అందరూ శుభాకాంక్షలు తెలియజేసి, పట్టణం లోని వేంకటేశ్వర మహల్ సెంటర్ లో ఉన్న వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్య మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ,



విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ,నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు చిత్రపటాలకు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమెర అనంతరాములు, మంజుల వెంకటేశ్వర్లు,





వేముల మంగమ్మ, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం చంద్రగ్రహణం కారణంగా ముఖద్వారం మూసివేత

**రాయచోటి చిన్న సముద్రం న్యూస్ సెప్టెంబర్ 7**
శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ ముఖద్వారం తలుపులు మధ్యాహ్నం 12:30 నిముషములకు మూసి వేసి తదుపరి 08.09.2025 వ తేది ఉదయం 5గంటలకు ఆలయ తలుపులు తెరిచి ఆలయమంతయు శుద్ధిచేసి పుణ్యాహవచనం చేసి, సంప్రోక్షణ చేసి తదనంతరం స్వామివారికి నిత్యభిషేకములు జరుగును అని ఆలయ కార్యనిర్వణాధికారి డి వి రమణ రెడ్డి ఆలయ అర్చకులు తెలియజేశారు.



# ఆకలి, ఆరోగ్యం, శుభ్రత జీవనజ్యోతి ఆనంద నిలయం ప్రాంగణం

**రైల్వే కోడూరు జన సముద్రం, న్యూస్ సెప్టెంబర్ 08**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం పెద్దఓరం పాడు పంచాయతీ, పాపిరెడ్డి పల్లె సమీపాన అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు రెండు రోజులు అనగా 06/09/25 మరియు 07/09/25 శని ఆదివారాలు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ద్వారా ప్రత్యేకమైన అద్భుత అన్నదాన కార్యక్రమం జరిపించారు అందులో భాగంగా ఆశ్రమంలోని అందరి ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి వృద్ధులను చేరుస్తూ అక్కడనుండి మెరుగైన వైద్యం కొరకు ఉన్నత ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళుతూ అందరి ఆరోగ్యం అందరి శుభ్రత అందరి ఆకలి తన ఆకలి లాగా, తన శుభ్రత లాగా, తన ఆరోగ్యం లాగా ఉండాలన్న గొప్ప సంకల్పంతో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం



సుబ్రహ్మణ్యం స్వామి ఎంతోమంది ఆకలి తీరుస్తూ ఎంతోమందికి మంచి ఆరోగ్యాన్ని ప్రైవేటు వైద్యశాల నుండి అందిస్తూ ఎంతోమందికి వస్త్రధానాలు విరివిగా అందిస్తూ చుట్టుపక్క ప్రాంతాలలో పేద కుటుంబం నుండి ఆశ్రమమును సంప్రదించిన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు అందిస్తూ గొప్ప మానవత్వం చాటుకుంటున్నారు సమాజ సేవలో నిత్యం తరించిపోతూ, ఎంతోమంది మన్ననలు పొందుతున్నారు గ్రామపంచాయతీ నుండి వందలాది ప్రజల నో ట నుండి నియోజకవర్గము నుండి లక్షలాది ప్రజల నోట నుండి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యక్ష దైవ స్వరూపం లాగా ఎంతో మందికి ఆకలి తీరుస్తూ అక్కున చేర్చుకుంటూ ప్రజల ఆరోగ్యం ప్రజల పరిశుభ్రత కొరకు నిత్యము సమాజ సేవలో తరించిపోతున్నారని రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి నోటా వింటున్న మాట జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి సాక్షాత్తు దైవ స్వరూపమని దైవం వారి రూపంలో గొప్ప సంకల్పం జరుగుతున్నదని లక్షలాదిగా ప్రజల నోట వింటున్న మాట అని మేధావులు తెలుపుతున్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ.

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7.**
మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం నాడు వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 87 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అర్హులు అయిన లబ్ధిదారులకు రూ.81 లక్షల 97 వేలు విలువ చేసే నగదు చెక్కులను పంపిణీ చేశారు.

## వినాయక నిమజ్జనం లో టపాసులు పేలి గాయపడి చికత్సపొందుతున్న వారిని పరామర్శించిన టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 7**
ఆదివారం రోజు రాయచోటి రూరల్ మండలం అబ్బవరం గ్రామం దిగువ ఇందుకూరు పల్లెలో వినాయక నిమజ్జనం కార్యక్రమంలో టపాసులు పేలుస్తుండగా ప్రమాదవసాత్తు అక్కడే ఉన్న శివశంకర్, మనోజ్ ఇద్దరికీ కాళ్లకు తీవ్రమైన గాయాలు అయిన





విషయం తెలిసి రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హుటాహుటిన ఇందుకూరు పల్లెకు వెళ్లి అంబులెన్సు లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డాక్టర్లతో మాట్లాడి ప్రధమచికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం ప్రసాద్ బాబు దగ్గర ఉండి వాళ్ళ బంధువులతో మాట్లాడి తిరుపతికి పంపడం జరిగింది ప్రమాదం జరిగిన వారి కుటుంబ సభ్యులు సువాసి ప్రసాద్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు

# పల్నాడు జిల్లా కు గుర్రం జాషువా పేరు పెట్టాలి : కుక్కమూడి ప్రసాద్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 07**
పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ది.08-09-2025 సోమవారం ఉదయం 11 గంటలకు దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలోపల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి మాచర్ల తహశీల్దార్ కార్యాలయం చేరుకొని తహశీల్దార్ వారికి వినతిపత్రం ఇవ్వటం జరుగుతుందని మహాకవి గుర్రం జాషువా పల్నాడు జిల్లా వినుకొండ మండలం చాట్రాగడ్డ పాడులో జన్మించారని, ఆధునిక తెలుగు కవులలో ఒకరని, తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను, ఔన్నత్యాన్ని దేశానికి చాటిచెప్పిన మహాకవి గుర్రం జాషువా అని, తన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని తన కవిత్వం రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పినటువంటి మహాకవి గుర్రం జాషువా అని అలాంటి మహాకవి గుర్రం జాషువా పేరును పల్నాడు జిల్లాకు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ.... దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ ఆదివారం మాచర్లలో మీడియాతో మాట్లాడారు. కావున దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు, కవులు, రచయితలు ,స్వచ్ఛంద సంస్థలు, జాషువా అభిమానులు, మహిళలు



సోమవారం జరిగే కార్యక్రమంలో పాల్గొని కోరారు.
జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటనలో

## రాయల్ కిచెన్స్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి హరితమ్మ

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 7**
ఆదివారం రోజు ఉదయం చిన్నమండెం టౌన్ బస్టాండ్ సమీపంలో చిన్ననర్సిపల్లి లోకేష్ బాబు ఆహ్వానం మేరకు





నూతనంగా ఏర్పాటు చేసుకున్న రాయల్ కిచెన్స్ రెస్టారెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ... ఆమె మాట్లాడుతూ భోజనం ప్రియులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు అలాగే వారి నమ్మకాన్ని . ఉడకట్టుకోవాలని తెలియజేశారు అలాగే అక్కడ ఉండిన వంటలను రుచి చూసి చాలా బాగున్నాయని కితాభించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# జిల్లాలో పంట పండించే ప్రతి ఎకరాకు అవసరానికంటే మించి యూరియా అందుబాటులో ఉంది....

- తప్పుడు కథనాలతో రైతులను ఆందోళనకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం....
- .....జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 07**

అన్నమయ్య జిల్లాలో పంట పండించే ప్రతి ఎకరాకు అవసరానికంటే మించి యూరియా అందుబాటులో ఉందని, తప్పుడు కథనాలతో రైతులను ఆందోళనకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అధికారులు ట్రేడర్స్ మరియు రైతు సంఘాల సమన్వయంతో బొప్పాయి ధర నిర్ణయించబడుతుందని బొప్పాయి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని యూరియా నిలువ, బొప్పాయి కి మద్దతు ధర, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... అన్నమయ్య జిల్లాలో పంట పండించే ప్రతి ఎకరాకు అవసరానికంటే మించిన యూరియా అందుబాటులో ఉందని, జిల్లాలో యూరియా కొరత రావడానికి అవకాశమే లేదన్నారు. ఈరోజు పంట పండించే ప్రతి రైతుకు ఒక బస్తా చొప్పున ఇవ్వగలిగే యూరియా నిల్వలు అన్నమయ్య జిల్లాలో ఉన్నాయన్నారు. అన్నమయ్య జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 44% లోటు వర్షపాతం నమోదయిందని దీనివల్ల 57 వేల హెక్టార్లకు గాను కేవలం 10600 హెక్టార్లలో సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. అంటే 18 శాతం మాత్రమే సాగవుతోందన్నారు. సెప్టెంబర్ 6 నాటికి ప్రైవేటు డీలర్ల వద్ద 518 మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాలలో 460 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని



21742 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు. 10600 హెక్టార్లు అనగా సుమారు 25 వేల ఎకరాలకు గాను ప్రస్తుతం అందుబాటులో ఉన్న 978 మెట్రిక్ టన్నుల యూరియా సరిపోతుందని పేర్కొన్నారు. నిన్నటి వరకు రైతులు కొన్న మొత్తం యూరియా సుమారు 5 వేల మెట్రిక్ టన్నులకు అదనంగా సెప్టెంబర్ 6 నాటికి 978 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. కాబట్టి రైతు పండించే ప్రతి ఎకరాకు సరిపడా యూరియా కంటే ఎక్కువగానే మన జిల్లాలో అందుబాటులో ఉందన్నారు. వచ్చే వారంలో మరో 4000 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి రానుంది అన్నారు. కాబట్టి రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. పంట వేసిన వారికి మాత్రమే యూరియా అమ్మేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొంతమంది కృత్రిమంగా యూరియా డిమాండ్ ఎక్కువ చేయడం వల్ల మరియు తప్పుడు కథనాల వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారని అటువంటి తప్పుడు కథనాలు రాస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. . ఎమ్మెస్ స్వామినాథన్ లాంటి వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించినట్లుగా కెమికల్ ఫర్టిలైజర్ లను అవసరానికి మించి వినియోగించడం వల్ల భూమి సారం తగ్గుతుందని పంట నాణ్యత కూడా తగ్గుతుందన్నారు. కాబట్టి రైతులందరూ అవసరానికంటే మించి యూరియా లాంటి ఫర్టిలైజర్ లను వాడవద్దని సూచించారు. వచ్చే వారంలో మండల మరియు గ్రామస్థాయి వరకు యూరియా వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బొప్పాయి పంటపై మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో సుమారు 4000 మంది రైతులు 11 వేల ఎకరాలలో బొప్పాయి పంట పండిస్తారని రాజంపేట రైల్వే కోడూరు లలో సాగు ఎక్కువగా ఉంటుందని మిగిలిన ప్రాంతాలలో కొద్దిగా తక్కువగా ఉంటుందన్నారు. జూన్ మరియు జూలై మాసాలలో మొదటి కోత అనంతరం కిలోకు 16 రూపాయల ధరతో రైతుల దగ్గర కొనేవారని, అనంతరం ఉత్తర భారత దేశంలో నెలకొన్న పరిస్థితుల వల్ల బొప్పాయి ధర తగ్గిందని దీన్ని కట్టడి చేయడానికి గతంలో ట్రేడర్లు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కూడా చైర్మన్ రూపనంద రెడ్డి మరియు రైతు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతులకు తొమ్మిది రూపాయలతో తర నిర్ణయించామన్నారు. చిట్వేలు లాంటి ప్రాంతాలలో ఆలస్యంగా బొప్పాయి సాగు చేస్తారని తెలిపారు. అధికారులు రైతు సంఘాలు ట్రేడర్లు అందరి సమన్వయంతో ఢిల్లీలో ఏ ధరైతే ఉంటుందో దానికి అనుగుణంగా ఏరోజుకారోజు బొప్పాయి ధర నిర్ణయించి రైతులకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఎవరైనా ట్రేడర్లు తక్కువ ధరకు అమ్మితే వారిపై ఫిర్యాదు చేసేందుకు కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేశామని బొప్పాయి రైతులు దీనిని వినియోగించుకోవచ్చని బొప్పాయి రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ జిల్లాలో పంట తక్కువగా సాగు చేస్తున్నందున యూరియా అవసరం తక్కువగా ఉంటుందని ప్రైవేటు డీలర్ల వద్ద మరియు రైతు సేవ కేంద్రాలలో రైతులందరికీ అవసరమయ్యే యూరియా కంటే ఎక్కువగా అందుబాటులో ఉందన్నారు. కొంతమంది రైతులను రెచ్చగొట్టడం కృత్రిమంగా యూరియా కొరత సృష్టించడం వంటి పనులు చేస్తున్నారని ఈ పనులు చట్టరీత్యా నేరమని అటువంటి పనులు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొంతమంది సోషల్ మీడియాలలో తప్పుడు కథనాలు రాస్తున్నారని దానివల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారని, సోషల్ మీడియాలలో తప్పుడు కథనాలు రాస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జన్యులోపంతో ఒక తల, ఆరు కాళ్లతో పుట్టి గొర్రె పిల్ల మృతి

**సుండుపల్లి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 7**



సుండుపల్లి మండలంలోని కుంటలముందర కురవపల్లెకు చెందిన పశు కాపరి వెంకట సుబ్బయ్యకు చెందిన గొర్రెకు జన్యు లోపం కారణంగా గర్భంలోనే ఒక తల, ఆరు కాళ్లతో గొర్రె పిల్ల శనివారం సాయంత్రం మృతి చెందింది. గొర్రెకు ప్రసవ సమయంలో ఇబ్బంది తలెత్తడంతో గ్రామానికి చెందిన పశువైద్యుడు ఓబులేసు వెంటనే వెళ్లి చికిత్స అందించారు. అయినప్పటికీ ఆ గొర్రె పిల్ల ప్రాణాలను కాపాడలేకపోయారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయం మూసివేత.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



చంద్రగ్రహణం కారణంగా ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని అధికారులు దగ్గరుండి మరి ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు మూసివేశారు .అర్చకులు గర్భాలయం నాలుగు రాజగోపురాలా ద్వారాలను మూసివేశారు .సోమవారం ఉదయం సంప్రోక్షణల అనంతరం 9:30 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తామని ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విమాన గోపురం ట్రస్ట్ కి దాత.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విమాన గోపురానికి ద్వారకాతిరుమల వాస్తవ్యులు ఇమ్మడి జానకి రామ వెంకట రేవంత్ 54,334/-రూపాయలు విరాళముగా ఆలయ కార్యాలయంలో జమ చేశారు. ఆలయ ఏఈఓ నటరాజరావు దాతలను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, పత్రాన్ని అందజేశారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి దాత.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి తాడేపల్లి గూడెం వాస్తవ్యులు బి సుబ్బారావు దంపతులు 1,11,116 /-రూపాయలు విరాళముగా ఆలయ కార్యాలయంలో జమ చేశారు. ఆలయ సూపరింటెంట్ హయగ్రీవాచార్యులు దాతలను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రాన్ని అందజేశారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 12వ వారం జానమాల కార్యక్రమం

- ముఖ్యఅతిథులుగా బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.07) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 12వ వారం జానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డు సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ మండలం ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విదానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెళ్లడానికి ఈ జనమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని నేటి యువత



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని అంబేద్కర్ తన యొక్క జానంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారు. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని సబండ వర్గాల ప్రజలకు మేలు జరిగేవిందంగా రచించారని అన్నారు. నేటి యువత అన్ని రంగాల్లో ముందుడాలని,మహనీయుల అడుగు జాడల్లో నడవాలని అన్నారు. ప్రజలందరూ ఈ జానమాల కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొనాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కొండమడుగు ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగల్ల బాబు,ఎంఆర్పిఎస్ బీబీనగర్ మండలం మాజీ అధ్యక్షులు మోల్గరం పాండు,చిన్నగల్ల అశోక్,దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ బుశపాక మల్లేశ్,దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులు మంద శ్రీశైలం,మాజీ వార్డు సభ్యులు మొల్గరం బాల్ నర్సింహ్మ,ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగ స్వామి,ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు చిన్నగల్ల శంకర్,మంద ఉప్పలయ్య,చిన్నగల్ల గణేష్,కాడిగల్ల భూపాల్,చిన్నగల్ల లక్ష్మీ నారాయణ,ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షులు కాడిగల్ల సురేష్,ఎంఆర్పిఎస్ నాయకులు బొడ్డు శివ బాబు,మంద భాస్కర్,రొంపి శ్రీరాములు, మొల్గరం భరత్ ,చిన్నగల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారా లోకేష్ గారిని తమ నివాసమునందు కలిసి ధన్యవాదాలు తెలియజేసిన గన్నే..

**రాజంపేట మండలం సెప్టెంబర్ 07 జన సముద్రం న్యూస్.**



రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ (AMC) గా గన్నే సుబ్బనరసయ్య నాయుడు అయిన నన్ను గుర్తించి ఈ అవకాశం కల్పించినందున తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఐటి శాఖా మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారిని తమ నివాసమునందు కలిసి ధన్యవాదాలు తెలియజేసిన గన్నే..

# ఆపన్న హస్తానికి బల్మూరి బరోసా

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ సెప్టెంబర్ 07**



హుజూరాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కన్న ప్రతాప్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా స్థానిక హుజూరాబాద్ మండల యువజన కాంగ్రెస్ నాయకుల ద్వారా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ డా.బల్మూర్ వెంకట్ వారి కుటుంబానికి నాయకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని పంపించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఏళ్ల వేళలా అండగా ఉంటానని తెలిపారు . ఈ కార్యక్రమంలో ,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఇమ్మడి దయాకర్,హుజురాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ ,హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి ,సందీప్ కాట్రపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ భిక్షపతి ,యువజన కాంగ్రెస్ నాయకులువిష్ణు ,నాగరాజు ,సురేందర్ ,అమర్ కాంగ్రెస్ నాయకులు ఓదేలు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా అంబేద్కర్ యూత్ అసోసియేషన్ మహాగణపతి శోభయాత్ర

- 60 వేల రూపాయలతో గణపతి లడ్డును కైవసం చేసుకున్న పల్లెర్ల సాయికుమార్
- 20 వేల రూపాయలతో పూలు పల్లు తీసుకున్న నల్లోల్ల జయంత్ కుమార్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.07) జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపాలిటీ అన్నోజి గూడలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు అత్యంత భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు అందుకుని శనివారం రోజు సాయంత్రం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. నవరాత్రులు పూజలు అందుకున్న మహాగణపతి చేతిలోనీ లడ్డు ప్రసాదాన్ని 60 వేల రూపాయలకు వేలం పాట పాడి కైవసం చేసుకున్న పల్లెర్ల సాయికుమార్ అదేవిధంగా పూలు పళ్ళు 20వేల రూపాయలకు తీసుకున్న నల్లోల్ల జయంత్ కుమార్ ఈ సందర్భంగా



వారిరువురూ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని లడ్డును పూలు పళ్ళను స్వామివారి మహా ప్రసాదంగా తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు గాంధారి నవీన్ కుమార్,కమిటి సభ్యులు రాజు, ప్రభు, శ్రీశైలం, సాయికుమార్, అజయ్, అక్షయ్, మహిత్, సుభాష్, విష్ణు, వినయ్, సోను ,సాయి, వేణు లతోపాటు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం గోదానం తీసుకోవడం దత్తత ఇవ్వడం నిలుపుదల.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గోశాలలో గో దానం తీసుకోవడం, గో దత్తత ఇవ్వడం ఈనెల 7 నుంచి తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గోవులకు ముద్ద చర్మ వ్యాధి వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటూ వ్యాధులు తగ్గిన తదుపరి గోదానం తీసుకోవడం, దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

- ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- వినాయక కన్వెన్షన్ హాల్ కన్నుల పండుగగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (సెప్టెంబర్ 8)**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారంనాడు తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూర్ లోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతు నేతి బాలలను రేపటి భావి పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని అన్నారు.వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిలో ఆత్మవిశ్వాసం నింపి చదువుకునేలా చూడాలన్నారు.విద్యార్థులకు చదువుతో పాటూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ నైతిక విలువలని భోదించాలన్నారు.చెడు అలవాట్లకు



భానిసలు కాకుండా విద్యార్థుల ప్రవర్తను నిరంతరం ఉపాధ్యాయులు గమనించాలన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రేమపూర్వకంగా మెలగాలన్నారు. విద్యార్థులని మార్చే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే సాధ్యమని అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో ఉపాధ్యాయుల కీలక పాత్ర పోశించారని అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వత పాఠశాలలకు మౌళిక సాదుపాయలకు కావాల్సిన నిధులు మంజూరు చేసిందని తెలిపారు.ఉపాధ్యాయులు నిత్య విద్యార్థి అని అన్నారు.హాస్టల్స్ లో మెస్ ఛార్జిలు పెంచడం జరిగింది అని అన్నారు.ముక్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో విద్యా రంగాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకుంటే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఉపాధ్యాయులు సిపిఎస్ విధానాన్నీ రద్దు చేసే విధంగా కృషి చేయలని



కొరగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తేలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతు ఉత్తమ ఉపాధ్యాయులని గుర్తించి సన్మానించడం చాలా గర్వంగా ఉందన్నారు.చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరామ్ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో ఉపాద్యాయ సంఘాల నాయకులు, నాలుగు మండలాల ఎ%శీ%ఈవో లు,డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న మాజి గ్రంథాలయ చైర్మన్ మురళీ గౌడ్,బివిజి ఫౌండేషన్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్,నాలుగు మండలాల మార్కెట్ కమిటి చైర్మన్ లు, పిఎసిఎస్ చైర్మన్ లు సీనియర్ నాయకులు, యువనాయకులు నాలుగు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సేవా తత్పరతకు ఐకమత్యం కూడా తోడవ్వాలి... యలమంచి

**08-09-2025: జనసముద్రం న్యూస్ కృష్ణా డిస్ట్రిక్ట్ బ్యూరో ఇంచార్జ్ కంకిపాడు**

ఆర్థికంగా, రాజకీయంగా, సామాజిక హోదా పరంగా కూడా ఎంతో ఉన్నతమైన స్థాయిలో ఉన్నప్పటికీ, ఆత్మీయుల పలకరిపులకు, నిత్యావసరాలు, ఔషధాలు వంటి కనీస అవసరాల కోసం కూడా ఆత్మీయులు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తోటి కమ్మవారికి అండగా ఉండేందుకే కమ్మ సేవా సంఘం %-% కంకిపాడు ను నెలకొల్పినట్లు కంకిపాడు ప్రభుత్వాసుపత్రి మాజీ చైర్మన్ యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. నేడు కమ్మ సామాజిక వర్గీయులతో కంకిపాడులో నిర్వహించిన ప్రథమ ఆత్మీయ సమావేశంలో యలమంచిలి మాట్లాడుతూ కమ్మ సేవా సంఘం %-% కంకిపాడు ఏర్పాటు యొక్క ఆవశ్యకతను గురించి వివరిస్తూ, భిన్న మతాలకు, లెక్క లేనన్ని కులాలకు ఆలవాలమైన మన దేశంలో, కమ్మ



సామాజిక వర్గం ప్రత్యేకమైనదని కొనియాడారు. అదే సమయంలో 21వ శతాబ్దిలో సాంకేతిక పరిజ్ఞానం, పట్టణీకరణ, గ్లోబలీకరణ వంటివి మన జీవన శైలిలో సమూలంగా మార్పులు తెస్తున్నప్పటికీ, మన మూలాలు మాత్రం మరచిపోకూడదని, తోటి సామాజిక వర్గీయులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారం దిశగా చొరవ తీసుకొని, ఎవరికి వారు తమంతట తాముగా కృషి చేయాలని కమ్మ సామాజిక వర్గ యువతకు పిలుపిచ్చారు. కమ్మ సేవా సంఘం కంకిపాడు కార్యకలాపాల గురించి చెప్తూ, ఇప్పటికే ఎన్నో కమ్మ సామాజిక సేవా సంస్థలు వివిధ రకాల దాతృత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆయా సేవా సంస్థల సేవలను ప్రశంసిస్తూనే, కంకిపాడు పరిధిలో నేడు ఏర్పాటు చేసిన కమ్మ సేవా సంఘం కంకిపాడు ద్వారా, అందుకు భిన్నమైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ కొత్తపల్లి సీతారామ ప్రసాద్ గారు, శ్రీ మల్లినేని శివకుమార్ గారు, శ్రీ కాకుమాను రమేష్ చౌదరి గారు, శ్రీ బొప్పూడి శివరామ కృష్ణ గారు, శ్రీ నెక్కలపూడి చంటి గారు, శ్రీ అక్కినేని నాగేశ్వరావు గారు, ప్రొఫెసర్ యార్లగడ్డ రామకృష్ణ గారు, శ్రీ వీరమాచినేని రఘురామ కృష్ణ గారు, శ్రీ వేములపల్లి శ్రీనివాసరావు గారు వంటి ప్రముఖులతో పాటు పెద్ద సంఖ్యలో కమ్మ సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం...

# పేదల వాడల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించాలి..!

- కబ్జాకోరులపై ఉక్కపాదం మోపాలి..!
- ఆక్రమణలపై సమగ్ర విచారణకు ఆదేశాలు.. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 07:**

మాచర్ల నియోజకవర్గంలోని పేదల వాడల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం వెల్దుర్తి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు కేటాంచి, అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని



వివరించారు. మాచర్ల మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంలో భాగంగా ముందస్తుగా రూ.5 కోట్ల నిధులతో రోడ్లు ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. అలానే వచ్చే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత మాచర్ల మండలం, మేకలగొంది వద్ద జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.1200 కోట్లతో నూతనంగా నిర్మించనున్న వాటర్ గ్రిడ్ శంకుస్థాపన మహోత్సవం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదిగా నిర్వహించి, పనులు ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. విజయపురిసౌత్ లో దాదాపు రూ. 5 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు.

**కబ్జాకోరులపై ఉక్కుపాదం..!**

దేవాలయ భూములను అక్రమించుకొని, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గడిచిన 15 సంవత్సరాలుగా నియోజకవర్గ పరిధిలో వందల ఎకరాల దేవాదాయ శాఖ భూములు కబ్జాలకు గురైయ్యాయని, కబ్జాకోరులపై ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిబిషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. గతంలో జరిగిన అనేక భూకబ్జాలపై సమగ్ర విచారణ జరిపి,బాధితులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు, పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, పాలువాయి గ్రామ సర్పంచ్ హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కనకబోయిన రాజ మల్లేష్

- ప్రధాన కార్యదర్శిగా ఎండి మున్నా

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.07) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకుల ఆధ్వర్యంలో నూతన గ్రామ శాఖ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ ఉద్యమ నాయకులు కనకబోయిన రాజ మల్లేష్,ప్రధాన కార్యదర్శిగా ఎండి మున్నా,ఉపాధ్యక్షులుగా కడిగళ్ళ బాబు రావు మరియు దొడ్డి రమేష్,కోశాధికారిగా బద్ధం మాదవ రెడ్డి,సహాయకార్యదర్శిగా మట్ట లింగం గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల



ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్,మాజీ ఉపసర్పంచ్ కనకబోయిన గోపాల్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు జల్లి అంజయ్య,ఎరుకల బిక్షపతి గౌడ్,చీర అయిలయ్య మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.
38

# సత్యం కమిటీ గణపతి లడ్డును కైవసం చేసుకున్న శివకుమార్ నాయక్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.07) జనసముద్రం న్యూస్**



పోచారం మున్సిపాలిటీ పరిధి రాజీవ్ గృహకల్పలోని సత్యం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాగణపతి నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డును మౌనిక శివకుమార్ నాయక్ దంపతులు 22 వేల రూపాయలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు.ఈ సందర్భంగా శివకుమార్ నాయక్ మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుని లడ్డు మాకు దక్కడం చాలా సంతోషంగా ఉందని,నవరాత్రులు ఎంతో నిష్టతో పూజలు అందుకున్న ఈ లడ్డు ప్రసాదాన్ని మా కుటుంబ సభ్యులతో పాటు బంధువులకు కాలనీ వాసులకు భక్తులకు పంచుతామని ఆయన అన్నారు.

# రాములూరి సన్నిధిలో 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్

**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 7,**



ఆంధ్రుల అయోధ్య ఆంధ్ర భద్రాచలం శ్రీ కోదండరామస్వామి వాలయంను సందర్శించిన 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్, అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ లు ఆదివారం సందర్శించారు వారికి ఆలయ మర్యాదలతో టీడీపీ అధికారులు అర్చకులు ఘన



స్వాగతం పలికారు మండల బిజెపి అధ్యక్షులు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు, చెరువు సంఘం అధ్యక్షులు పాటూరు గంగిరెడ్డి, మాజీ బిజెపి మండల అధ్యక్షులు శివరాజు బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి కత్తి జగదీష్ కుమార్, నరసింహ, చింతా అశోక్ కుమార్ రెడ్డి, పేరూరు కొండయ్య, చిన్నపు రవి, ప్రతాపరెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు అందజేశారు అదేవిధంగా ఆలయ అర్చకులు దేవాలయం ఒక విశిష్టత గురించి మరియు ప్రస్తుత దేవాలయ అభివృద్ధి కొరకు రైలు ఆపడం గాని ఒక కొత్త బస్టాండ్, భక్తుల అవసర నిమిత్తం తక్షణమే కొన్ని సౌకర్యాలు అందజేయాలని తెలియజేశారు అందుకుగాను లంక దినకర్ అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

# వైభవంగా శ్రీ కోదండరామయ్య కల్యాణం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ,సెప్టెంబర్ 7:**



ఒంటిమిట్టలో పౌర్ణమి సందర్భంగా శ్రీ కోదండరాముడి శ్రీ సీతారాముల కల్యాణం ఆదివారం వైభవంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. ఇందులో భాగంగా భగవత్ విజ్ఞాపనం, సభ అనుజ్ఞ, లోకకల్యాణం కోసం సంకల్పం చేయించారు. కల్యాణంలోని పదార్థాలన్నీ భగవంతుని మయం చేసేందుకు పుణ్యాహవచనం నిర్వహించారు. ఆ తరువాత రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, వరప్రేశనం(కన్యావరణం), మధుపర్కార్చనం చేశారు. మహాసంకల్పం అనంతరం కన్యాదానం చేసి సీతారామచంద్రుల ప్రవరలను చదివారు. రాములవారి వంశస్వరూపాన్ని స్తుతించారు. అగ్నిప్రతిష్టాపన తరువాత సీతా రాముల తల మీద జీలకర్ర, బెల్లం ఉంచి శాస్త్రోకంగా కల్యాణ వేడుక నిర్వహించారు. తరువాత మంగళాష్టకం, చూర్ణిక పఠించి, మాంగళ్యసూత్ర పూజ, మంగళసూత్రధారణ, అక్షతారోపణం చేపట్టారు. స్వామి నివేదన, వేదస్వస్తి, మహదాశీర్వచనంతో కల్యాణఘట్టం పూర్తయింది. ఈ కార్యక్రమంలో టీటీడీ సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఎ. నవీన్ కుమార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర వ్యాసరచనలో గెలుపొందిన వారికి బహుమతులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రంలో సెప్టెంబర్ 7**



లక్కిరెడ్డిపల్లి జమియతే ఇత్తేహాదుల్ హింద్ వారి ఆధ్వర్యంలో, మహ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది గెలుపొందిన విద్యార్థులకు ఆదివారం పెద్ద ఎత్తున విజయవంతంగా పూర్తి అయింది ముఖ్య అతిథి గా , ఆల్ ఇండియా జమియతే ఉల్మా హింద్ జనరల్ సెక్రటరి అయినా ముఫ్తి మాసూమ్ సాబ్ చేతుల మీదగా పరిక్ష లో లక్కిరెడ్డిపల్లి మండలంలో మొదటి స్థానం లో వచ్చిన షేక్ కలిముల్లాహ్ కు మొదటి బహుమతి 10,000/- రూ మరియు రెండవ బహుమతి షేక్.మహ్మద్ గౌస్ కి 5000/- మూడవ బహుమతి షేక్ అలి ఇస్రా సుల్తానా కి 3000/- రూ మరియు సర్టిపికేట్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలోలక్కిరెడ్డిపల్లి సి ఐ మరియు ఎస్ ఐ చేతుల మీదగా పరిక్ష లో మంచి ప్రోఫామేన్స్ ఇంచిన విద్యార్థులను ప్రోస్తహిస్తూ అందరి కి సర్టిఫికేట్స్ మరియు షీల్డ్ ఇవ్వడం జరిగింది ...

# రాష్ట్రస్థాయి సేవారత్న అవార్డు

- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది చేతుల మీదుగా సేవా రత్న అవార్డు అందుకున్న మద్దిరేవుల రామాంజనేయులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 7**



ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సెలెక్షన్ లో వివిధ సేవలను గుర్తించి అన్ని రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు ప్రజా సంకల్ప వేదిక ద్వారా సేవను గుర్తించి ఉమ్మడి జిల్లాలో శ్రీహరి డిగ్రీ కాలేజ్ బాలాజీ నగర్ ఐటీ దగ్గర ఆదివారం రాష్ట్రస్థాయి సేవరత్న అవార్డు పుష్కరాలు 2025 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది శ్రీ మధిరె రంగా సాయి రెడ్డి ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ జాతీయ అధ్యక్షులు చేతుల మీదుగా సేవరత్న అవార్డు, అందుకొని చాలువతో సత్కరించి, సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది మద్దిరేవుల రామాంజనేయులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు , స్నేహితులు, ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు ,వివిధ జిల్లా అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.